



# అతిథి దేవుళ్లు

**సిహెచ్. శంకరశాస్త్రి**

గోదావరీ పుణ్యోదకాలలో స్నానమాడి, సంధ్యవార్చి శివాలయానికి వెళ్లి భగవద్దర్శనం చేసుకొని నెమ్మదిగా ఇంటికి బయల్దేరారు సుబ్బయ్యశాస్త్రిగారు. వీధి మొగకు వచ్చేసరికే అల్లంతదూరాన తమ లోగిలి వెనక పెరట్లో గడ్డివాములు రెండూ అస్తగిరులవలె అరుణకాంతులతో మెరుస్తూ కనిపించాయి. బంగారువన్నెగల ఆ మేటి మీదకి బంతిపూరంగు కాంతులు ఎగబాకుతూ అంతలోనే జారిపోతూ పైకిలేస్తూ ఆడుకొంటున్నాయి. ఈవేళపుడు నీళ్లకాగు వెలిగించారేల చెప్మా, చుట్టాలు దిగలేదు గద అనుకొన్నారు శాస్త్రిగారు. మడేళ్లు తనపక్కనించే నీళ్లకావిళ్లు మోసుకుపోతున్నారు. ఇంటిముంగిట గడ్డిపరకలు చెల్లాచెదరుగా ఉన్నాయి. కొంచెం అవతలగా తురాయిచెట్టుకింద బళ్లు వాల్చి ఉన్నాయి. గుమ్మంపక్కనే చీడీలమీద చిన్నకుమారుడు రామం ఒక్కడూ కూర్చున్నాడు- బిక్కమొహం పెట్టి. వీడిలా కూర్చున్నాడేల- అతిథులెవరో దిగిఉండాలి అనుకొంటూ ముందుకు సాగారు శాస్త్రిగారు; మౌనమైనందువల్ల వాడిని పలకరించి వైనమడగలేక. లోపల గడపదగ్గర తాను కాళ్లుకడుక్కునేందుకు నీళ్లు సిద్ధంగా లేకపోయేసరికి ఊహ బలపడింది. గడపకవతల ఐదారుగురు పిల్లలు, ఇంటికప్పెగిరిపోతుందని కాబోలు మండువాలో కేకలు వేస్తూ అల్లరిచేస్తున్నారు. రామం తాలూకు మాజికాయబండి, వాళ్లచేత పడి హృదయవిదారకంగా ఆర్తనాదాలు చేస్తోంది. ఆ కక్ష్యగడిచి నడిచి మండువాకు వెళ్లేవరకు, అక్కడ వసారాలో తనకు అత్యంత ప్రీతిపాత్రమైన తూగుటూయలమీద అన్యులెవరో విలాసంగా విశ్రమించి ఊగుతున్నారు. అవతల తన గదిలో, తానే గౌరవపీఠంగా ఎన్నిక చేసుకొని సవినయంగా కూర్చొనే తన తండ్రిగారి వాలుకుర్చీలో మరెవరో కాళ్లు బారజాచుకుని కూర్చున్నారు. తన పుస్తకాలు చెల్లాచెదరుగా ఉన్నాయి. వంటయింటివేపునుంచి గట్టిగా మాటలు నవ్వులు వినిపిస్తున్నాయి. కుర్చీలో పెద్దమనిషి తనను చూచి లేచి పలకరించబోయేవరకు, శాస్త్రిగారాయనను గుర్తించారు. అతిథిదేవోభవ అనుకుని, కూర్చోమని సైగచేసి పూజాగృహంవైపు సాగిపోయారు, దీపదర్శనం కోసం.

ఇంతవరకు జరిగిన కథ: పోకిరీభాషలో లేదా ఈనాటి గేస్తుల మాటల్లో చెప్పుకోవాలంటే సుబ్బయ్యశాస్త్రిగారింట చుట్టాలు దిగి ఇల్లంతా నానాఖంగాళీ చేశారు. ఆయనకి ఒళ్లుమండిపోతోంది-అని టూకీగా చెబితే చాలు. కాని అతిథిని భగవత్స్వరూపుడుగా, తనకు సేవచేసే మహాదవకాశం ప్రసాదించ వచ్చిన మహనీయుడుగా ఎంచి మన్నించే భారతభూమిలో (క్రిందటితరం) పుట్టి పెరిగినవారు కావున, శాస్త్రిగారినిబట్టి పైవిధంగా మడిగట్టుకు మాట్లాడుకోవలసి వచ్చింది.

తాత్కాలికంగా మనసుకు ఆయాసం కలిగినా, తమాయించుకుని మర్యాదలకు లోపంలేకుండా అతిథి అభ్యాగతులను ఆదరించే దేశం మనది. వీరు దేవుడులా చూశినట్టే, తామూ దైవాలన్న సంగతి మరవకుండా అహోదాలోనే వ్యవహరించే అతిథుల దేశం కూడా ఇదే. నిజానికి దేవతలే అతిథుల వేషాలు వేసుకువచ్చి భూమిమీద తిరిగిన దేశం ఇది. సాక్షాత్తూ బ్రహ్మ విష్ణు మహేశ్వరులే అనసూయ ఇంట ఆతిథ్యం స్వీకరించారు. నోటబెట్టుకోబోయిన ఒక్కగానొక్క కబళందక్కకపోగా, గుక్కెడు తీర్థం పుచ్చుకోబోతున్న రంతిదేవుడి గుమ్మానికి దేవేంద్రుడే అభ్యాగతిగా వచ్చాడు. ఎంగిలికూడైనా సరేనని సిద్ధపడి రాముడు శబరి వాకిటకు వచ్చాడు. ఉన్నదంతా పెట్టే త్యాగులేగాక, ఎవరో ఒక అతిథి అయినా లేకపోతే ఉన్నది కూడా తినకుండా అభోజనం పడుకునే నైష్ఠికులు, వరద గోదావరికి ఆవలిగట్టున అభాగ్యుడి ఆక్రందనం విని అతణ్ణి నిశిరాత్రివేళ ఇంటికి తీసుకువచ్చి అన్నంపెట్టిన డొక్కాసీతమ్మవంటి మతల్లులు ఇక్కడే ఉన్నారు; 'ఆ ద్వాదశిఘడియలు తీరేలోగావస్తే నా అదృష్టం; లేకపోతే నీ ఖర్మం' అన్న అంబరీషులూ, వేళకు వెళ్లకపోతే ఏమవుతుందో చూదామని, చూసి

శాలిక్కరచుకున్న దుర్వాసులూ ఇక్కడే ఉన్నారు. సపరివారంగా విందారగించి 'ఆ కామధేనువు నీకెందు'కని లాక్కున్న కార్తవీర్యుడూ, సుబ్భరంగా తిని వెల్లకిలా పడుకుని తిన్నింటి వాసాలు లెక్కపెట్టి 'ఈ ఇల్లు నాద'న్న దానయ్య (దారినపోయే)లూ ఉన్నారు.

రోజులు మారాయి; సంప్రదాయాలపట్ల మోజులూ మారుతున్నాయి. గేస్టూ అతిథీ కూడా తెలుగుమీరిపోతున్నారు. ఎటొచ్చి ఇద్దరూ చెరో వేపూ పోతున్నారు. గేస్తుకు మర్యాదలు చేయాలన్న పట్టింపు తగ్గిపోతూ వుంటే, అతిథికి పెరుగుతోంది; అంటె. చుట్టం బండిదిగ్గానే, "మళ్లీ రైల్లో రిజర్వేషన దొరకడం కష్టం. ప్రయాణం ఎప్పుడో చెబితే సీటు రిజర్వు చేయిస్తాను కుర్రాణ్ణి పంపి" అంటాడు గృహస్థు. 'దానికేంలెస్తూ, రిజర్వేషన్ లేపోతే మామూలుగా వెళ్తాం. లేదా దొరికేదాకా ఉంటాం. స్థిమితంగా నాలుగురోజులు ఉందామనే వచ్చాంలే' అంటాడు అతిథి. అయితే వీరిలో అతిథి మేలుకోరి రిజర్వేషన్ గురించి తొందరపడే గృహస్థులు, గృహస్థు మేలుకోరి తొందర పడే అతిథులూ లేకపోలేదు. పెంకెవాళ్ళూ లేకపోలేదు.

ఒకసారోకాయన తనయింట శుభకార్యానికి ఆహ్వానపత్రికలు పంపాడు. మరోహాయన అందులో ఉన్నప్రకారం అక్షరాలా వెళ్లి అవమానించాలని పెంకెతనం చేయాలన్న దురాశతో పోతన్నగారింటికి వెళ్ళిన శ్రీనాథుడికిమల్లే బంధుకోటితోను మిత్రశతంతోనూ శిష్యవర్గంతోనూ మాత్రమే గాక, కిరాయికి పరివారాన్ని కూడా పుష్కలంగా కుదుర్చుకుని బంధుమిత్ర సపరివారంగా గుమ్మంలోకివచ్చాడు దండెత్తిన రాజులా. పోనీ పెడదామన్నా పోతన్నగారిలా సరస్వతీదేవి వచ్చి మడిగట్టుకునే సదుపాయం లేదు; పెరట్లో జమదగ్నికిలా కామధేనువున్నూ లేదు; ద్రౌపది వంటింటవున్న అక్షయపాత్రా లేదు; గాన ఆయన గుమ్మంలో నిలబడ్డ జనాభా తన శుభపత్రికలో వాక్యంప్రకారం వచ్చిందికాబట్టి ఆ వాక్యంప్రకారమే ఆపెద్దకూ ఆయన బంధుమిత్ర సపరివారానికీ చందన తాంబూలాలు మాత్రమే ఇచ్చి సాగనంపేశాడు— 'ఇహదయచెయ్యండి, నేను ఆనందించడం అయిం'దంటూ.

* * *

తిథి వార నక్షత్రాలు చూసుగోకుండా వచ్చి దిగిపోయేవాడిని అతిథి అంటారు. అంటే గేస్తుయింట తిథి (ఆబ్దికం వంటిది) ఉన్నపుడు, ఆముక్క ముందుగా చెప్పి ఆపూటకి పౌరోహిత్యం, భోజనం చేసి చక్కాపోయేవాడు 'తిథి' అవుతాడు— అలాటిమాట అనడానికి ఆస్కారం లేకపోయినా. అతిథిదేవుడికి ఈ బెడద లేదు. ఇల్లు బయల్దేరేటపుడు తిథివారాలు చూసుకుంటాడు; మళ్ళీ గేస్తు ఇంట దిగింతరవాత- రాచకార్యాలరద్దీ ఆట్టే లేనివాడాయెనా- అన్నివిధాలా అనుకూలమైన తిథి, తనకి తిక్క కుదిరేదాకా కదలడు.

ఇలాటివాళ్ళు సంభవిస్తారని ఏనాడో పసిగట్టిన మనువు దూరదృష్టితో విలువయిన ముక్క రాసాడు. 'ఏకరాత్రంతు నివసన్ అతిథిర్ బ్రాహ్మణ స్మృతః.' ఒక్కరాత్రికి మటుకు ఉండి మర్నాడు కోడికూతతో లేచి వెళ్ళిపోయే సద్బ్రాహ్మడిని అతిథిఅంటారు అని. అనగా పైజెప్పిన ఫలానిసుగుణం కలవాడిని ఏమని పిలుచుకుని ఆనందించాలో మనకి తెలియజెప్పడంకోసం సదరు గుణవంతుడికి అతిథి అని నామకరణం చేయడం మనువుగారి తాత్పర్యం అయివుండదు. అతిథిగా వచ్చినవాడు ఎటువంటివాడు? వాడికి గేస్తు ఇంట ఉండే హక్కుభుక్తం ఏపాటీ అనేది ఖరారుగా మనందరి తరఫునా నిర్మొహమాటంగా చెప్పి శాసనం వేశారని అందరం ముఖ్యంగా అతిథులు గ్రహించుకోవాలి. హక్కుమాత్రం ఉంది. తిథివారాలు చూసుకోకుండా దిగి, అపూట భుక్తికి హక్కుకలవాడని నిఘంటువులు కూడా ఘంటాపథంగా చెబుతున్నాయి. ఎటొచ్చి హక్కుని శాశ్వతం చేసుకుని ఆయింటనే హెడ్డాఫీసు పెట్టుకోవద్దన్నది పాయింటు. అనిత్యం హి స్థితో యస్మాత్, తస్మాదతిథిరుచ్యతే. ఒక్కచోట నిలకడగా తిష్ఠవేసుకోకుండా, ధ్రువతారలా శాశ్వతుడైపోకుండా చాతుర్మాస్యాలు వగైరాలు ఏర్పచుకోకుండా తుమ్మెదలా త్వరగావెళ్ళిపోయేవాడే అతిథి అని తాత్పర్యం. అభ్యాగతుడికి హక్కులేవీ లేవు. తినబోతూవున్న వేళకి వస్తాడుకాబట్టి, గేస్తుతోకలసి కలో గంజో కాస్త తాగిపోవడమే అతడి విధాయకం.

* * *

దేవుడిలాగే అతిథిదేవుడికీ బహురూపాలూ, అనేక నామాలూ ఉన్నాయి. అతిథులలో చుట్టాలూ స్నేహితులు, శత్రువులూ, మిత్రముఖ శత్రువులు, శత్రుముఖమిత్రులు, శత్రుముఖ శత్రువులూ, ఉపకారులు, ప్రత్యుపకారులు, అపకారులు, ఋణదాతలూ, ఋణార్థులు, ఋణగ్రస్తులు, వ్యాధిగ్రస్తులు, దేవతలు, రాక్షసులూ, వరాలూ, శాపాలూ, సోషలిస్టులు, కమ్యూనిస్టులు, కాంగ్రెసువాళ్ళు, స్వతంత్రావాళ్ళూ, కోర్టుజీవులు, పెట్టేవాళ్ళు, తినేవాళ్లు, ఆర్చేవారు, తీర్చేవారూ, ముక్కుబళ్ళవాళ్ళూ, వెనకబడ్డవారూ, దయాళువులు, నిర్దయులు, కోపిష్టివాళ్ళు, పరమ శాంతులు, నియంతలు, కుటుంబీకులు, తైర్థికులూ, ఆవులించమని బతిమాలి పేగులెక్కపెట్టేవారూ, తిట్టుపోతలదాకా ఆడేవారూ, కలహాభోజనులూ, కలహాభాజనులూ, దంపుడుబియ్యంతప్ప ముట్టనివారు, ఓవల్టిన్ అలవాటైనవారూ.

పుష్కలంగా డబ్బు, బంధుమిత్ర ప్రేమ సహనం, ఔదార్యం, చాకచక్యం అనే పంచశీలాలూగాని, వాటిలో ఏ ఒక్కటిగాని ఉన్నచోట అతిథికి ఇన్ని లక్షణాలు ఉండవు. ముఖ్యంగా దుర్లక్షణాలు అభావమైపోతాయి. ఒకవేళ ఉన్నా గేస్తుకి కనబడవు.

తాలూకాఫీసు, జిల్లాబోర్డు, కోర్టులు, పి డబ్ల్యు. డి. ఆఫీసులు, సీట్లుదొరకని కాలేజీలూ, పేరుగలయోగులూ, శక్తిగల దేవుళ్లూ అప్పిచ్చువాడూ ఉన్న ఊళ్లు, పుణ్యక్షేత్రాలూ, ఆ దారిలో ఉన్న మజిలీ గ్రామాలూ, రైల్వే జంక్షన్లూ, విజయవాడ చెన్నపట్నం ఇవి అతిథి ఉచ్చలో ఉండే స్థలాలు. విశాలమైన లోగిళ్లు, చెడిబతికేవాళ్ళ ఇళ్లు, గృహస్థు సాధువైన గృహాలూ, పరోపకారుల ఇళ్లు ఇవి సాధారణంగా అతిథులను ఆకర్షించే కేంద్రాలు.

* * *

శ్రీమంతుల ఇంటికి చుట్టాలలంకారం అన్నాడొకచుట్టం. ఎప్పుడూ ఎవరో ఒకరు ఉంటే అది గొప్పఅనిన్నీ, ముస్ముందు వారు






ఆసి పాడు చేసుకున్నప్పటికీ, అంతా చుట్టాలకే దోచిపెట్టేశాడని చెప్పుకోడానికి (రేసులూ సినిమాలూ పేకాటా అంటే బాగుండదు గాబట్టి) బాగుంటుందనీ ఆయన అన్నారు. కొందరు కలవారిళ్ళ చుట్టాలెవరో, ఇంటివాళ్ళెవరో కూడా తెలీదు. అవి పెద్ద దివాణాలు, గెస్టుహావుసులుంటాయి కాబట్టి అంతా తెరిపిగా సహజీవనం చేయవచ్చు. వత్తిడి ఉండదు. కాబట్టి మొహాలు మొత్తవు. అసలు మొహాలే అస్తమానం కనబడవు కాబట్టే ఎవరెవ్వాళ్ళున్నారో తెలీదు. గుర్తూ ఉండదు. పది ఊళ్ళలో సొంత బంగళాలూ, మరో పదింటిలో బంధుమిత్రుల బాపతువీ ఉన్న ఓ జమీందారుగారు ఎప్పుడూ ఊళ్ళవెంట తిరుగుతూండడంచేత ఓమారు, సొంతబంగళాలోనే ఉంటున్నా ఒకనాడు తన అతిథికి సుస్తీ చేసిందని విని, "మనం మనింటికి పోతే మంచిదని" మొహమాటంచొప్పున బయల్దేరి బంధువుల బంగళాలో బసచేశాడట. భ్రమరకీటన్యాయం బొత్తిగా అసంభవం అని కొట్టిపారేసిందికి వీల్లేదు.

జమీందారు కాకపోయినా, ఆఘాయాలో వెలుగుతూ బస్తీలో దివాణమంత ఇల్లూవాకిలీ పెట్టుకున్న ఓ పెద్దకుటుంబరావుగారికి అతిథులు రకరకాలవారుండేవారు. ఎవరెందుకొచ్చారో, ఉన్నారో, తిన్నారో అడిగే వారు లేనందువల్ల ఎవరెవరో ఎందుకెందుకో వస్తూ ఉండిపోతూ ఉండేవారు. ఆయనదే పెద్దసంసారం—కొడుకులూ, మనమలూ, మునిమనమలూ, మేనల్లుళ్ళు, మేనకోడళ్ళూ, వాళ్ళ పిల్లలూ, పిన్నిగారిపిల్లలూ కిలకిల్లాడుతూ ఉండేవారు. వాళ్ళలో కలిసిపోయి ఇంకెందరో బంధుమిత్రులుండేవారు. కాస్తపొదుపు చేదామనుకున్న ఇరుగుపొరుగులవారి తాలూకు కూడా అక్కడే కాలక్షేపం చేసేవారు. ఇంటిపెద్దకి ఓమారు కొంచెం ఖర్చు తగ్గాలన్న ఊహకలిగింది. అప్రకారం,

# అతిథి దేవులు

ఆయన ఓమారు ఇంట్లో జనాభాలో ఓనలుగురైదుగుర్ని మచ్చుకి కేకేసి, వాళ్ళెవరెందీ, ఎందుకొచ్చిందీ, ఏంచేస్తున్నదీ అడిగి, మరేమీ అనుకోవద్దనీ, చాలారోజుల్నించి కనబడుతున్నందువల్ల వచ్చి పనికాక ఇబ్బంది పడుతున్నారేమోనన్న అభిప్రాయంతో అడుగుతున్నాననీ అన్నారు.

"అదేవిటినాన్నా ! నన్ను వదినని, పిన్ని కొడుకుల్ని ఆమాత్రం ఎరగవా" అన్నాడు "అతిథి." చిన్నబుచ్చుకొని ఇంటాయన మళ్లీ ఎప్పుడూ ఎవర్నీ అడగలేదు. ఈ సంగతి తెలిశాకనే, అప్పారావు ఆ యింట్లో ప్రవేశించి అందరిదగ్గరా అప్పులు నొల్లుకోవడమే గాక, వీరంతా రావుగారిసొమ్ముల్లా దోచుకోవడం బాగులేదన్న భావంతో సాహసించి రెండుగదులు ఖాళీచేయించి తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. ఆపైన అందులో చిన్న ఎత్తునే బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ వ్యాపారం పెట్టి, ఆ దిగినవాళ్లకి సకల సదుపాయాలూ దగ్గరుండి చేయిస్తూవచ్చాడు. ఈ విధంగా ఆర్జించిన ఆస్తితో అతను ఆ దివాణం పక్కనే చిన్న బంగళా కట్టించుకున్నాడు కూడాను.

* * *

'ఎటుతిరిగీ, చిక్కొచ్చేది అటూ ఇటూ కానివాళ్ల యిళ్లలోనే. స్వీయజీవనానికి గుడ్డు గూట్లోకొచ్చా యనుకునేవారికి అతిథులూ సహజీవనం సహించడం ఎక్కువ కాలం సాధ్యపడదు. మూడుగదులవాటాలో పెళ్లాం బిడ్డలతోటే చోటుచాలక అవస్థపడే ఆసామికి, అందులోనే మరి ఐదుగురితో సహజీవనం చేయవలసివస్తే అది 'ఇరకాటం'గానే ఉండక తప్పదు. దానికి తోడు ఆ వచ్చిన అతిథులు సర్దుకుపోయే తరహా అయితే గృహస్థు ప్రాణానికి సినిమాకథంత పని అవుతుంది. ఓవల్టిన్ దొరకదంటే, బోర్నవిటాతోనూ, మధ్యాహ్నం స్వీటు కాకపోతే కారంతోనూ, రెండుపూట్లా కూరలేకపోతే, ఓపూట వేపడంతోనూ, కొన్ని కూరలు గిట్టకపోతే మిగతా వాటితోనూ, బట్టలు చిరిగినా మాసినా ఇంటివారి వస్త్రాభరణాలతోనూ, ఇంటాయన తాలూకు చవకరకం సిగరెట్లతోనూ, ఆయన తెప్పించుకునే తెలుగు పత్రికతోనూ, ఆయన కాసేపు బతకడానికి దాచుకున్న రెండుగంటల కాలంతోనూ ఆయనలో దొరికిన కాసిని లోపాలతోను, ఆయన కుటుంబంలో దొరికిన కొద్దిపాటిగొడవలతోను, గుట్టుమట్లతోనూ, ఆయనకున్న నిరుపేదవైన ఇరుగుపొరుగులతోను ఎక్కడికక్కడే అని ఎలాగో సర్దుకుని కాలక్షేపం చేసే అతిథులు బొత్తిగా లేరని కాదు.

ఈ సదుపాయాలన్నీ మరోచోటజరక్క కాదు. ఇక్కడేపాటి ఉన్నాయో చూద్దామని పరీక్షచేసి చక్కాపోడానికో, ఉండడానికో మాత్రమే వస్తారు కొందరు. వైద్యంకోసమో వ్యాజ్యంకోసమో, చదువుకోసమో సంస్యకోసమో, కేవలం విశ్రాంతికో, ఊరు చూట్టానికో, ఉద్యోగం వెతుక్కోడానికో మాత్రమే అందరూ వస్తారనుకోవడం పొరబాటు.

నేనెరిగిన ఒక నరసింహారావుగారు ఎప్పుడూ పెద్ద పెద్ద ప్లానులమీద వస్తాడు, గృహస్థుకు ఉపకారం చేయాలనే. ఆయన సాధారణంగా దిగేదిగగానే గాని, ఆ పూట గాని అసలు సంగతి చెప్పడు. "ఓ పెద్ద విషయం మాట్లాడాలి నీతోటి. వివరంగా చెప్తాలే... ఇవాళ ఏదో హడావుడిగా ఉన్నావు రేపు చూద్దాంలే" అంటాడు. మర్నాడు రాత్రి భోజనాలయ్యాక వాకిట్లో

పక్క వేయించేస్తాడాయనే. అంతా నిద్రపోయేదాకా లోకాభిరామాయణం మాట్లాడి, ఆనక మిత్రుడిపక్కలో కూర్చుంటాడు. ఎప్పుడొచ్చినా రెండు బ్రహ్మాండమైన ప్రాజెక్టులు లేకుండా రాడు.

“పంచవర్ష ప్రణాళికని ఆఫ్రికన్ భాషలలోకి, ఇంకా వెనకబడ్డ దేశాల భాషలలోకీ తర్జుమా చేసి పదిలక్షల కాపీలు అమ్మితే ఐదారు లక్షలు సునాయాసంగా కళ్ళజూడొచ్చు. అఫ్ కోర్సు అందుకు లక్షలకొద్దీ పెట్టుబడి నువ్వెక్కడ తెస్తావుగాని – దానికంతా ఉందిలే. కొలంబో ప్లానుకింద ఆస్ట్రేలియా చార్టర్డ్ బాంకువాళ్ళు అప్పులిస్తారు ఇలాటి పన్లకి. ఇప్పుడు మెద్రాసు వెళ్ళి అక్కడ దొరల్తో మాటాడి అది శాంక్షను చేయించుకు రావాలి. అందుకో ఐదొందలుంటే సరిపోతుంది. ఈ బ్రహ్మాండమైన బిజినెస్‌కి నిజంగా ఈ ఐదొందలే అసలైన పెట్టుబడి అంటే నమ్ము.. అది నువ్విప్పుడు సర్దకపోతే నిల్చున పళంగా చచ్చిపోతాను. ఉత్తరక్రియలకే అను, నేను పోయాక యాడవడానికొచ్చే నా బంధుమిత్ర పరివారం తిండితిప్పలకీ, కాఫీ ఫలహారాలకీ, దుఃఖోపశమనం నిమిత్తం సినిమాలకీ, ఇతర సాదరుఖర్చులకీ వాళ్ళని సాగనంపడానికి రైలుఖర్చులకీ, రైల్లో ఫలహారం లకీ, చేబదుళ్ళకీ, అవి రావని తెలిశాక వదిలే తిలోదకాలకీ అంతా తడిసి మోపెడవుతుంది.. దానికన్న నాకీ ఐదొందలివ్వడమే చవక అని నరసింహారావుగారు విట్టీగా ఏడిచారు.

అలసిపోయిన గృహస్థు గురకని లాకేత్వమిచ్చే సన్నాహం అనుకుని, ఈయన గుక్క తిప్పుకోకుండా పై స్థాయిలో చెప్పినందువల్ల గృహస్థు నిద్రలోనే చనిపోవడం జరగలేదు. పై పెచ్చు మళ్ళా మన్నాడు నరసింహారావుగారు ఇదంతా ఇంత విట్టీగానూ చెప్పవలసివచ్చింది.

అంత డబ్బు రెడీగా లేకపోతే ఎక్కడేనా వడ్డీకి తెచ్చినాసరే నెల తిరిగేలోగా వాళ్ళ మొహాన పారేదామన్నాడు. ఒకవేళ అడిగిందికి నీకు జంకైతే, నీ తరఫున నేవెళ్ళి అడుగుతానన్నాడు. ' ఇన్సూరెన్సు కట్టినట్టున్నావు దానిమీదకూడా అప్పులిస్తారని ఓ అయిడియా చెప్పచూశాడు గాని గృహస్థు భార్యతో సలహా చేసినందువల్ల మెత్తబడలేదు.

నరసింహారావు గట్టివాడు కాబట్టి చలించలేదు. అక్కణ్ణించే అందరికీ ఉత్తరాలు రాస్తూ వచ్చాడు. అప్పు కావలెను అని పేపర్లో ఓ ప్రకటన వేసి ఆ యడ్రసే ఇచ్చాడు. ఆయన మిత్రులతో స్నేహం చేసుకుని అప్పులు సంపాదించేందుకు కృషి ఆరంభించాడు.

ఒకవేళ తాను చెప్పిన పబ్లిషింగ్ వ్యాపారం మిత్రుడికి నచ్చలేదేమోనని రెండో





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీల గాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారిగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

మీరు ఎప్పుడైనా సుఖవిరేచనకారి కొరకు డాక్టరువద్దకు వెళ్ళితే.... వారు వెంటనే



లక్సామింట్


- సుఖవిరేచనకారియగు తియ్యని పిప్పరిమెంట్ - చెప్పుతారు. దాని సుగుణములు వారికి బాగా తెలుసు.

డిస్ట్రిబ్యూటర్లు: M/s. సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్) విజయవాడ & బ్రాంచిలు. Publicity Arts

**PAACO పాకో** స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్, క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును



* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)

ఫోను: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178 79 బ్రాడ్వే, మద్రాసు-1

అయిడియాకూడా ఓ మంచిరోజు చూసి చెప్పేశాడు. ఇదీ ఆఫ్రికాదే. అయితే పని తేరు. ఓ లక్ష మామిడికాయలని ఆవకాయ వేయించి ఎగుమతిచేస్తే ఎగరేసుకు పోతా రట ఆఫ్రికన్లు. అమెరికాలో ఇలా ఆవకాయ అమ్మి కోటీశ్వరులైనవాళ్ళున్నారు.

## అతిథి దేవులు

మిత్రుడికిదీ నచ్చలేదు. భార్యని సంప్రతించివచ్చి, "డబ్బు కుదర్దుగాని మా యింట్లో ఆవకాయుంది, అదీ కొన్త మాగాయీ పెడ తాను పట్టికెళ్ళమంటోంది మా ఆవిడ" అన్నాడు.

ఈ భీకర సమరం కొన్నాళ్లు సాగింది. ఈ లోగా నరసింహారావు ఓ పార్ట్టైము ఉద్యోగం చేశాడు. మిత్రుడింటి అరుగుమీదనే ఓ కిళ్లీ




కోర్టు పెట్టి నడిపించాడు. అతనికి రైలు ఖర్చులిచ్చి పంపిన తరవాత తెలిసిందివంతా.

అందరూ ఇలాటివారని కాదు. కొందరు అప్పుడుగరు సరిగదా రైలు ఖర్చులూ ఉంచుకుంటారు. కొందరు ఇంకా మంచి వాళ్లుంటారు. సకుటుంబంగా దిగి సామాను సర్దుకు సిమితపడ్డాక, నెమ్మదిగా మర్యాదలు తీర్చే వేళకి గృహస్థుకి వందో యాభయ్యో అప్పిస్తారు. కాపోతే దాచమంటారు. అతనది తీర్చేలోగా తొందర ఉండదు. కొందరు ఇంటివాళ్ళు విసుక్కుంటున్నట్టు పసిగడితే "కావలిస్తే పాతిక్కో పరక్కో పెట్టి పారేదాం' అనుకుని, అది ఎలాగో ముట్టచెప్పి ఆ తరవాతనించి ఆ ముక్కే జ్ఞాపకంచేస్తూ గృహస్థుని అదుపాజ్ఞల్లో పెడతారు.

కొందరు బాబాయగార్లకు కోపమెక్కువ. ఇంటాయన పిల్లలు చదువుకున్నప్పుడు కూడా, బాబాయిగారు చిరాగ్గా ఉన్నారు, ఇహ చదువు కట్టెయ్యండి అని పిన్నిగారు చెప్పగల్దు. ఇంటి ఇల్లాలు పొద్దున్నే హాటేల్నించి ఇడ్లెను తెప్పించే సంప్రదాయం ఐదార్రోజుల తరవాత ఆపెయ్యగానే, పిన్నిగారు తనకీ పిల్లలకీ ఇంటివాళ్ల పిల్లలచేత తెప్పించుకుంటుంది. "వాళ్లకి పెట్టకండే. పడదు. జరం గిరం వస్తే అదుగో చూశావా చుట్టపుచూపుగా వచ్చి పిల్లల్ని పాడుచేశారంటారు" అని ఆవిడ తనవాళ్ళకి హెచ్చరిక చేస్తుంది.

అసలు ఇల్లాలిదే తప్పు. అతిథులు దిగిన రోజున ఆ తరవాత రెండురోజులూ, తెల్లవారగానే, నాలుగిడ్లెన్లూ పెసరట్టూ ఉప్మా కాఫీ పుచ్చుకోడం ఈ సృష్టిలో సకల చరాచరాలకీ సహజధర్మమైనట్టుగా ఆవిడ అన్నీ తెప్పిస్తుంది. టిఫిను లేపోతే యెలా అని పిన్నిగారూ అంటుంది. మూడురోజులాయేసరికి పిన్నిగారూ పిల్లలూ ఆమాట నమ్మితే తప్పేముంది?

అచ్చొచ్చిన ఇల్లనీ, ఇక్కడకొచ్చి చదువుకున్నవాళ్లూ వైద్యం చేయించుకున్నవాళ్ళూ, పెళ్ళి సంబంధాలు వెతుక్కున్నవాళ్ళూ బాగుపడ్డారనీ తెలిసి ఏదో అభిమానంకొద్దీ వచ్చినవాళ్ళని సావకాశంగా ఆయా కార్యాలు చక్కబెట్టుకోనివ్వకుండా తొందరపెట్టడం తప్పుగదా. వాళ్లు చిరాకుపడడమూ సహజమేగదా.

ఒకాయన రెండోపిల్లకి పెళ్ళి సంబంధాలు వెతకడానికొచ్చి ఒక సుబ్బయ్యగారిల్లు హెడ్డాఫీసుగా పెట్టుకున్నాడు. వచ్చే సంబంధాలూ పోయే సంబంధాలూ, పెళ్ళిచూపుల కొచ్చినవారికి రాచమర్యాదలూ అన్నీ చాలకాలంగా సక్రమంగానే జరిగాయి. అంతలో సుబ్బయ్యగారి పిల్లకూడా పెళ్లీడు కెదిగింది. అంతట ఆయనా నడుం కట్టుకుని తనపిల్లకీ చుట్టంగారి పిల్లకీకూడా సంబంధాలు వెతికాడు. ఇద్దర్నీ ఒకేసారి ఎవరైనా చూడవస్తే అవసరమని. మరోసెట్టు నగలుకూడా చేయించాడు. చివరికి పెళ్ళిళ్లు రెండూ ఒక్కచోటనే జరిగిపోయాయి. ఆ గురికొద్దీ విశ్వాసంకొద్దీ ఆ తరవాత ఆయన, తానెరిగిన వారి పిల్లలెవరికైనా సంబంధాలు దొరక్క అవస్థపడుతుంటే, సుబ్బయ్యగారి యడ్రసిచ్చి పంపేసేవాడు. చిన్నా పెద్దాపన్లు ఎవరికేమి ఉన్నా ఇక్కడికే పంపేస్తూ ఉండేవాడు.




"ఇంకా కాస్త వెనక్కి వెళ్లారంటే పూర్తిగా పడగలరు!..."

చిత్రకారుడు—ఆనందరావు (మదరాసు)

పెళ్ళిలో సుబ్బయ్యగారు తన సొంతకూతురుకి జరిపించినన్ని ముచ్చట్లు ఈయన పిల్లకి జరపలేదన్న అక్కసుకొద్దీ ఇలా పగసాధించాడని కొందరంటారు గాని అది గిట్టనివాళ్లు అనేమాట.

* * *

విజయవాడ, చెన్నపట్నాలలోను, తిరుపతికి వెళ్లేదారిలో ఉన్న ఊళ్లలోనూ ఉండేవారి కిలాటి సమస్యలుండవు. అతిథులు ఇవాళ దిగితే ఎల్లుండి చక్కా పోతారు. (ఈ రెండ్రోజుల్లోనూ ఊరు చూపించడానికయే ఖర్చుతో రెణ్ణెల్ల గ్రాసం వస్తుందన్నది అతిశయోక్తి.) అయితే ఇక్కడ ఒక్క చిక్కుంది. మూడేసిరోజుల్లో అతిథులు వెళ్లిపోయినా, మూడేసి రోజులకో కొత్త సజ్జు దిగుతూనే ఉంటుంది. వాళ్లలో చాలమంది కొన్నేళ్ల తరవాత మొట్టమొదటిసారిగా చూడ్డానికొచ్చిన వాళ్లయిఉంటారు.

అందువల్ల ఎవరిమటుకువారికే మర్యాదల్లో లోపం జరక్కూడదు. రాక రాక వచ్చిన వాళ్ళకోసం ఇంటాయన ఒక్కపూటైనా ఆఫీసుకు సెలవు పెట్టకపోవడం పొగరుమోత్తనం. అందువల్లనే యీ పట్నాల్లో ఉద్యోగులు పై ఆఫీసర్ల చేత విధిగా చీవాట్లు తింటూ ఉంటారు.

అతిథులవల్ల మానవజీవితానికి జరుగుతున్న మహోపకారాల్లో ముఖ్యమైన దొకటుంది. ఎప్పుడూ ఒక్కచోటే ఉండేరకరకాకుండా ఇలా వచ్చి అలా పోయేవారు, నిత్యం వస్తూ పోతూ ఉండేట్లయితే ఆ గృహస్థు ఇల్లు నిత్యకల్యాణం పచ్చతోరణంగా ఉంటుంది. భార్యాభర్తలు గట్టిగా తగవులాడుకుందికి వీలుండదు. దుఃఖపడిందికి తీరుబాటుండదు. ఎల్లప్పుడూ చిలకా గోరింకల్లాగ అభినయించడంవల్ల అదే అలవాటయిపోయి, వాళ్ళకి తెలీకుండానే వాళ్ళు ఆనందంగా జీవితమంతా ఒక పండుగలా అరగిస్తారు. పిల్లలకీ హాయే. అల్లరి చేసినా అమ్మా నాన్నా కొట్టిందికి వీలుండదు. చిరుతిళ్లు దొరుకుతాయి. చుట్టాలతో సినిమాలకి పోవచ్చు. చుట్టాలు కజ్జాకోర్లై, ఇవతలవాళ్లు ఝుడుసుకునేలా పోట్లాడుకుంటేతప్ప అంతా బాగానే ఉంటుంది.

ఎవరో ఒకరింటికి వెళ్ళడంవల్ల చుట్టాలికీ జీవితంలో అప్పుడప్పుడు మూడేసి రోజులు మూడేళ్ళకి సరిపడే శాంతి, సంతోషం లభిస్తాయి. బాధ్యతారహితంగా హక్కులను అనుభవించవచ్చు. మర్యాదకోసమైనా దిగులు మొహం, తగవులాట దాచుకోవచ్చు.

కొత్తబట్టలు చేతులారా కొనుక్కోలేని

(61-వ పేజీ చూడండి)

# అతిథి దేవులు

(29-వ పేజీ తరువాయి)

ప్పటివరకే ఈ తరహా పెట్టే అలవాటుగా మొదలు పెట్టే ఏర్పాటుచేశాడు భగవంతుడు. ...ర్థంలివ్వాల్సి లేకపోయినా, ఇంటికొచ్చిన ఇల్లాలికీ, పిల్లలకీ బట్టలు పెట్టడం తప్పదు. అవి తీసుకున్నప్పుడు, వాళ్లు ఈ ఇల్లాలికీ పిల్లలకీ బట్టలు పెట్టకతప్పదు. ఈ విధంగా అత్తారాళ్ళు మనం కొన్న దిక్కుకు పోయినా విధ్యోవిధంగా బట్టలు సమకూరుతాయి.

అయితే పెళ్ళిళ్ళలో గాలివానలాగా అతిథులు వచ్చే పెళ్ళిళ్లలో ఓ చిక్కు వస్తుంది. ఆ చిక్కు తప్పించుకోవడానికి ఇంటాయన ఒకపద్ధతి పెట్టొచ్చు. ఆయన ముందర ఒకపెట్టె బట్టలు కొని వచ్చినవాళ్ళకి పెట్టాడు. వాటి మళ్ళీ అంతపెట్టా చిళ్ళకి పెట్టి ఇవ్వాలి. తిన్నా మార్చుకోకుండా ఆయన పెట్టెలో దాచేవాడు. కొత్తవాళ్లు వచ్చినప్పుడల్లా ఉన్న పెట్టె ఇవ్వడం, వాళ్లిచ్చింది తీసుకుని తరువాతి పెళ్ళికోసం దాచడం-ఇచ్చినవాళ్ళ పాయసం పుచ్చుకున్నవాళ్ళ పాయసంగా-పద్ధతి పెట్టేవాడు.

మరొక్కటి కూడా స్మరించకతప్పదు. అది మామూలుగా, మనకి అప్పులివ్వనివాళ్లు చుట్టాలు తిరగాలంటే అంటే కంగున ఇచ్చుద్దురు. అతిథిపోక్కటే చాలు అతిథుల గొప్పతనం చాటడానికి.

ఈవిధంగా ఆతిథ్యం అనే ఈవ్యవస్థ లోక కళ్యాణార్థం భగవంతుడు ప్రసాదించినవరం. కొన్ని చిన్న చిక్కులు ఇబ్బందులు ఉన్నా మొత్తంమీద గృహస్థులూ అతిథులూ కూడా ఈ వ్యవస్థని మనసారా గౌరవించి పోషించుకోవాలి. స్నేహం, సౌహార్దం, పరోపకారం గుణాలు వర్ధిల్లడానికి ఇది గొప్ప సాధనం. ...స్వరూ ఉభయనిష్ఠూరాల్లో అదినిష్ఠూరం సహించే పాటుపడాలి. చిరాకులు కలిగినప్పుడు కూడా ఒక్కముక్క అనుకోడం మంచిది-త్వమేవాహం-అని నీవే నేను. ఇవాళ నేను అతిథిని, రేపు మాయింటి కొళ్ళగానే మరొకరికి ఆతిథ్యం ఇవ్వవలసుంటుంది అని అతిథి అనుకుని, గృహస్థు దృష్టిలో కష్ట సుఖాలు అర్థం చేసుకుని సహావుగా మెలిగి, ఆద్యోత్య అప్పుడే వెళ్ళిపోయాలే అని గృహస్థు అపేక్షాగే కాక, అనుకునేలాగ మోజు విరక్కుండా చూసుకోవాలి. ఈ గేస్తు దేవుడంటివాడు మరోడైతే తన్ని తగిలేసునను కోవాలి. ఇటు గృహస్థు కూడా అతిథి దేవుడంటివాడు కాబట్టి పెట్టింది తిన్నాడనుకోవాలి. రేపోమాపో నేనెవడికో అతిథిని కావచ్చు గదా అని గుర్తించి, తనకి జరగాలని సరదాపడే మర్యాదలన్నీ తను జరిపి, అతిథిగా వచ్చినవాడు తృప్తిపడేలా, పదాక మళ్లీ మళ్లీ [illegible]

రిని ఇక్క వీళ్ళ మంచేలా.

వద్దు వద్దు ఈవాక్యం అసంపూర్తిగానే ఉంచడం మంచిది. ★

# న్యూఢిల్లీ లేఖ

(12-వ పేజీ తరువాయి)

లేని మాత్రమే బాంకులో డబ్బు దాచుకున్న వారికి లభిస్తుంది.

స్టేట్ బాంకు వ్యవహారాలను రిజర్వు బాంకు తన నాయకత్వంలో పర్యవేక్షించ లేదని చర్య తీసుకోవడంలో ఆలస్యం చేసిన దని విమర్శ వచ్చినది.

ఈ సందర్భంలో ఒక మాట చెప్పక తప్పదు. కాంగ్రెసు పాలకులు గనుక తను వచ్చేదాకా ఉండటంవారు పాలన వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా కట్టుదిట్టం చేసినట్లయితే ఈ దేశంలో పరిస్థితి చేటికన్నా మెరుగ్గా ఉండేది. ప్రపంచంలో కెల్లా ఉత్తమమైన పాలనవ్యవస్థ మనది. అలాంటి వ్యవస్థ అన్ని విధాలా నాశనం కావడానికి మన పాలకులే కారణం. ఇందుకు మనము గాక ముందు తరాలవారు కూడా చాలాకాలం అనుభవించవలసి ఉంటుంది.

ఈనాడు కాంగ్రెసు రాజకీయవాదులకు అన్నిటిలోనూ ప్రమేయం ఉన్నది. చాలా ప్రాంతాలలో వారే పాలన వ్యవస్థను నడిపిస్తున్నారు. స్టేట్ బాంకుకు సంబంధించినంత మట్టుకు ఇంకా ముందుగా చర్య జరపనందుకు రిజర్వు బాంకు విమర్శకు గురి అవుతున్నది. ఈ జాప్యానికి రాజకీయ నాయకులు ఎంతమట్టుకు బాధ్యులో ముందుముందుగాని తెలియదు.

క్రిందటి నెలలో శ్రీనగర్ లో సహకార సమావేశం జరిగినది. సహకార సంస్థలకు వలసిన ద్రవ్యం సమకూర్చడం గురించి ఆ సమావేశంలో చర్చ సాగినది. చర్చలో పాల్గొన్న సామూహికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే రిజర్వుబాంకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థ అని, ప్రభుత్వం చెప్పినట్లు వినవలసిన సంస్థ అని, ఆకలితో అలమటించే కోట్ల కొలది ప్రజలకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ప్రకటించారు.

"మళ్లీ అడ్డగాడిదలా ఉన్నావు. ఆ తలుపు గడియ అందలేదంటావేం?"

"అందుకే అందలేదు మామయ్యా. నిలువుగాడిద నయితే అందునేమో!"

—కుమారి లావణ్య (నిర్మల్)

కోపంతో సంయమనం కోల్పోయి ఇలా అన్నారు ఆయన. కోపం ఉపశమించిన తరువాత ప్రశాంతంగా మాట్లాడారు ఆ మంత్రిగారు. ఏమైనా ఆయన ఆ మాటలు అనవసరంగా అన్నారని అనిపించింది.

దేశంలోని బాంకు లన్నిటిలో అగ్రగణ్యమైన రిజర్వుబాంకుకు ఈనాడు ఇలాంటి దుర్గతి పట్టడం ఈ సంఘటనల్లో స్పష్టం అవుతుంది.

## బెంగాలీల సమస్య

దేశానికి, ప్రజా జీవితానికి సంబంధించిన అన్ని రంగాలలో తాము నాయకత్వం వహించిన రోజులు గతించినవని బెంగాలీలు ఇంకా గుర్తించినట్లు కనిపించదు. బ్రిటిష్‌వారు అలా కాదు. పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందగల నేర్పు వారి సొమ్ము. ప్రపంచమంతటినీ పాలించే అధికారం తమదని బ్రిటిష్‌వారు నమ్మేవారు. తరువాత మారిన పరిస్థితులకు అనుగుణంగా తమ దృక్పథం మార్చుకున్నారు. మన దేశంలోని మహమ్మదీయులు అంతే. ఈనాడు దేశంలో తమకు ఆధిక్యం ఏమీ లేదని వారు గుర్తించారు. పరిస్థితులకు అనుగుణంగా తమ వైఖరి మార్చుకున్నారు. మారనిదల్లా బెంగాలీలు మాత్రమే. వారు ఇంకా తమ తొల్లిటి ఔన్నత్యం తలుచుకొని స్వప్న లోకంలో విహరిస్తున్నారు. దేశానికి తామే నాయకులమని వారి భ్రమ. దేశ స్వాతంత్ర్యసమరంలో బెంగాలీలు అగ్రశ్రేణిలో ఉన్నారని దేశీయులకు గుర్తుచేస్తూ పోరు పెంటూ బెంగాలీ పత్రికలు ఇటీవల ఒక ప్రకటన చేశారు.

బెంగాల్ స్వాతంత్ర్య యోధుల కీర్తి ఆచంద్రతారార్కం నిలిచి ఉంటుంది. సందేహం లేదు. కాని స్వాతంత్ర్య సముపార్జన కొరకు దేశంలోని అన్ని ప్రాంతాలవారు కూడా పోరాడినారు. దీనిని విస్మరించరాదు.

లార్డ్ కర్జన్ బెంగాల్‌ను విభజించడం ఆ రాష్ట్రంలో విప్లవానికి నాంది అయినది. రాష్ట్ర విభజనను రద్దు చేశాడు హార్డింజ్. కాని వంగదేశ ప్రాబల్యాన్ని కూడా అంతం చేశాడు ఆయన.

ఉభయ బెంగాల్ ప్రాంతాల ఏకీకరణం ఫలితంగా సంభవించిన పరిణామాలు ఎలాంటివి? బీహార్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినది. తరువాత అస్సాం చీలిపోయినది. మరి కొంత కాలానికి ఒరిస్సా రూపొందినది.

బీహార్, అస్సాం, ఒరిస్సా రాష్ట్రాలలో బెంగాలీలపట్ల వైముఖ్యమే కాదు, ద్వేషం కూడా ఉండడానికి గల కారణం ఏమిటి?

బెంగాలీలు కొబ్బరిచెట్లవంటివారు. కొబ్బరిచెట్ల నీడలో మరి ఏమీ బ్రతకలేదు.

అస్సాంలో జరిగిన సంఘటనలను సమర్థించడానికి చేస్తున్న ప్రయత్నం కాదిది. బెంగాల్ లో బెంగాలీయేతరులు ముఖ్యమైన పదవులన్నీ గుత్తకు తీసుకొంటే బెంగాలీలు సహిస్తారా? అస్సాంలో బెంగాలీలపట